పాలగిరి వేణు

# నల్ల  బ్యాగ్..

వెళ్లాలి బాబాయ్! తప్పదు.. నాకు అట్టే శెలవు లేదు. ఎల్లుండి కల్లా ఆఫీసులో ఉండాలి... ''

''ఎప్పుడోగానీ రావు... వచ్చావుకదా! ఓ రెండు రోజులుండి సరదాగా వుంటావనుకుంటే వచ్చినప్పటి నుంచే వెళ్ళాలి.. వెళ్ళాలి అంటూ పాటపాడుతావు.. నీయిష్టం.''

అంటూ నిష్ఠూర పడుతున్నాడు బాబాయి...

''అలా అనకు బాబాయ్! రేపునెల్లో మళ్ళీ వస్తాగా.. ''

''రేపు నెల్లో వస్తానంటూనే ఇంకో ఏడాదికిగాని రావు.. పోనీ ఈ సారైనా వచ్చేటప్పుడు వసుంధర, పిల్లల్ని తప్పక తీసుకురావాలి..''

''అలాగే బాబాయ్! మరినేవస్తా!!'' అంటూ బాబాయ్ నుండి శెలవు దీసుకుని వీధిన పడ్డాను.. రిక్షా మాట్లాడుకుని 'బస్టాండు' చేరే సరికి యింకో అరగంట అయింది.. మధ్యాహ్నం పన్నెండు గంటలు ... 'బస్టాండు' ప్రయాణీకులతో కిటకిటలాడుతోంది..

సరాసరి తిరుపతికెళ్ళి ఏడుకొండలవాడి దర్శనం చేసుకుని, మరుసటి రోజు రేణిగుంటకెళ్ళి జయంతి — జనతా పట్టుకుని రామగుండం చేరుకోవాలని ముందుగా నిర్ణయించుకొన్నాను.. తిరుపతి బస్సు ఇక పది నిముషాల్లో రావచ్చునని 'కంట్రోలర్' చెప్పాడు..

పది నిముషాలు ... ఇరవై నిముషాలు గడిచాయి.. బస్సింకా రాలేదు. అలాగే ముప్పావుగంట గడిచింది..

''ఇక్కణ్ణుంచి మదనపల్లెకు వెళ్ళండి... అక్కణ్ణుంచి ప్రతి అరగంటకూ తిరుపతికి బస్సులుంటాయి'' అంటూ సలహాయిచ్చాడు ఓ కండక్టరు..

మదనపల్లెకు బయల్దేరే బస్సు 'స్టాండు'లో వచ్చి ఆగింది.. బిలబిల మంటూ జనం అన్నివైపులనుండి బస్సును ముట్టడించారు.. నేను అదును చూసుకుని కిటికీ గుండా నా 'జిప్ బ్యాగ్'ను లోనికి తోసి సీటు రిజర్వుచేశాను.. డ్రైవర్ సీటు మీదుగా లోనికి ఎగ్రబాకి నాసీట్లో కూలబడ్డాను.. ఓ ఐదునిముషాల్లో బస్సుపూర్తిగా నిండిపోయింది.. కూచున్న వాళ్ళకన్నా నిలుచున్న పాసింజరే ఎక్కువున్నారు.. ఊపిరాడటం లేదు.. అష్ట దిగ్బంధనం చేసినట్లుంది..

''ఏం వర్షమో.... ఐదేళ్ళయింది యిలాంటి వాన చూసి... కుంటలు నిండాయి... చెరువులు నిండాయి... అయినా బావుల్లోకి నీళ్ళురావటంలేదు.. ఏమంటారు!''

అంటూంది ఆ రోజు దిన పత్రికలోనుంచే ఓ శల్తీ.. నా ప్రక్కనే కూచుని వుంది..

నేను కిటికీ లోనుండి బయటకు చూస్తున్నాను.. నా చూపంతా 'డ్రైవర్' మీదే వుంది.. అతడు యింకో బస్సు డ్రైవర్‌తో ''హస్కు'' వేస్తున్నాడు.. బస్సులోనికి 'కండక్టర్' దూరాడు. టిక్కెట్లు కోయడం ప్రారంభించాడు... వీరాభిమన్యుడి మల్లే ప్రయాణీకుల్ని చెదరేస్తున్నాడు. నా ప్రక్క కూచున్న ఆ పెద్ద మనిషి పేపరు మడిచాడు.. ప్రక్క జేబులో నుండి సిగరెట్ పెట్టె బయటకు తీసి, అందులోంచి సిగరెట్ బయటకు లాగి, అగ్గిపెట్టెమీద 'టప్‌టప్'మని శబ్దం చేసి వెలిగించాడు. గుప్పుగుప్పుమని పొగ వదిలాడు. ఆ పొగ నా ముఖం మీదుగా కిటికీలోనుండి బయటకు వెళుతోంది...' సిగరెట్ తాగితే నష్టాల గురించి ఓ క్లాసు తీసుకుని, అతనికి బుద్ధి చెప్దామనేలోగా ''టికెట్ సార్?'' అంటూ కండక్టర్ నన్ను హెచ్చరించడం జరిగింది.. టికెట్ సరిపోయేలా డబ్బిచ్చాను. కండక్టర్ యిచ్చిన టిక్కెట్లను జాగ్రత్తగా జేబులో వుంచుకున్నాను... నా ప్రక్క అతను వందనోటు ను యిచ్చాడు...

''చిల్లర లేదు సామీ! ఒకేసారి వందనోటిస్తే ఎలా!'' అంటూ కండక్టర్ నసుగుతూనే ఆ వంద నోటును తన 'క్యాష్ బ్యాగ్' లోకి తోసాడు..

''చిల్లర వుంటే వంద నోటెందుకిస్తానయ్యా బాబూ?? ఆ వంద మంచినోటే.. కోయంబత్తూరుది కాదు...''

''ఏ నోటు కోయంబత్తూరుదో.. ఏ నోటు అంబత్తూరుదో తెలుసుకునే రోజులు పోయాయండి.. అన్ని నోట్లూ ఒకటేగావుంటున్నాయి... ఏ వూరు కెళ్ళాలో చెప్పండి.. టిక్కెట్టు కోస్తాను... ఇప్పటికే ఆలస్యమయింది....''

నా ప్రక్క శల్తీ కూడా మదనపల్లెకే వెళుతున్నాడు... టిక్కెట్టు వెనుక ఈయవలసిన డబ్బు రాసి దాని మీద ఓ చిన్నపాటి సంతకం పడేసి, ఆ టిక్కెట్లు అందించాడు కండక్టర్... అతడు అందుకున్నాడు....

''ఏంటి మాస్టారూ! ఎంతదాకా వెళుతున్నారు...'' అంటూ సిగరెట్‌ను నామీదుగా వంగి కిటికీలోంచి బయటకు గిరాటువేశాడు..

చెప్పాను...

''చాలా సంతోషమండి...''

నా ప్రయాణం గురించి అతడు ఎందుకు సంతోషిస్తున్నాడో నాకు అంతుబట్టలేదు... పోనీ నన్ను గురించి ఆలోచించే మనిషి దొరికాడు యిన్నాళ్ళకు.

''వ్యాపారమా!''

''అబ్బే లేదండి... ఉద్యోగం చేస్తున్నాను...''

''చాల సంతోషమండి...''

మళ్ళీ సంతోషపడుతున్నాడు మానవుడు..

ఏ వూళ్ళో! ఏం వుద్యోగం! వివరాలు అడిగాడు.. నేను చెప్పాను.. చాలాసార్లు సంతోషపడ్డాడు.

తను బట్టల వ్యాపారం చేస్తున్నానని అందులో కష్టాలు లాభ నష్టాలు వివరిస్తున్నాడు. నేను సంతోషించలేకపోయాను. కాని తల నొప్పితో బాధపడ్డాను. బస్సు కదిలితే బావుంటుంది. కొంచెం గాలైనా వస్తుంది. చెప్పడం మరిచా.. నా ప్రక్కాయన పేరు శివతాండవం

''ఏమండోయ్ డ్రైవర్‌గారూ! ఊపిరాడక చస్తున్నామండీ ...'' అంటూ శివతాండవం గట్టిగా అరిచాడు. ఆ అరుపుకు ఒక్క కదలిక.. బస్సు వూగినట్లయింది.. 'డ్రైవర్' చుట్టు ప్రక్కలా అరమైలు దూరంలో వున్నా వినిపించే అరుపు...

''ఏమయ్యా కండక్టరూ! టికెట్లు పూర్తి చేశావా లేదా!'' మళ్ళీ శివతాండవం అరుపు..!

''ఎస్.ఆర్. మర్చిపోయాడట... తెచ్చేందుకు వెళ్ళేడు..'' అంటూ జనంలో నుంచి ఎవరో కీచుగొంతు...

''ఆర్.టి.సి.ని ఏకేయడం మొదలెట్టాడు శివతాండవం... ప్రభుత్వాన్ని దున్నేశాడు... అందరికీ ఒక కాలక్షేపంలా వుంది. అంత ''లైట్ ఫిట్టింగ్''లోనూ...

''రైట్! రైట్!!''

''ఇప్పటికి వచ్చాడయ్యా మొగుడూ... డ్రైవర్ గారు రాందే?...''

'బెల్' మోగిస్తున్నారు. ప్రయాణికుల్లో విసుగు... చిరాకు...

''ఏమయ్యా కండక్టరూ! బస్సుయిక బయల్దేరదా! ఇక్కడే అరగంట దాటింది.... ఉక్కపోసి ఛస్తున్నాం... 'డ్రైవర్' ఎక్కడున్నాడో చూడవయ్యా స్వామీ.... '' అంటూ శివతాండవం అందరి కోపతాపాల్ని తన మాటల్లో బయటపడేశాడు....

''ఓ సీతారామస్వామీ! ... '' అన్నాడు ఎంతో మెల్లగా రామజపం చేస్తున్నట్లు కండక్టర్ తనుకూచున్న సీట్లోంచి కదలకుండానే... సీట్లోంచి లేస్తే ఎవడో ఆక్రమించుకుంటాడు.... మళ్ళీ వాణ్ణిలేపి తను కూచోవాలి...

**ఓరి వెధవా...! వీడికి నేను తోడు దొరికినందుకు సంతోషపడుతున్నాడు. ఏభై ఏళ్ళుదాటిన వీడికి ఇంకా పిల్లనెవరిస్తారు? అయినా ఎవరికోసం వ్యాపారం చేసి సంపాదించాలి. సంపాదించి ఎవడి చేతుల్లో పెట్టాలి?**

ప్రయాణీకులందరూ కండక్టరు దైవభక్తిని మెచ్చుకున్నారు...

"వచ్చె... వచ్చె..." అంటూ ధబ్బున డ్రైవర్ సీటు ప్రక్కనున్న తలుపు తెరుచుకుంది...


తాండవం....

"ఊహూ?"

"అప్పుడే అనుకొన్నాను... మీకు పెళ్ళింకా కాలేదని..."

నాకెంతో సంతోషంగా వుంది.. పెళ్ళయి ముగ్గురు పిల్లలతో సంసారం చేస్తున్న నాకు... అంటే పెళ్ళికాని వాడిలా అవుపిస్తున్నానంటే? నాలో యవ్వనం... యింకా లేతగా వుంటూ, నా ముఖ వర్చస్సు బ్రహ్మచారిలా కనుపిస్తున్నా నంటే!... ఎంత బావుంది....! అయినా వాడి ఎరికలో ఏదైనా సంబంధంవుందేమో !

'ఎందుకు నాకింకా పెళ్ళి కాలేదని అని అనుకుంటున్నారు!' అని అడగాలని వుంది...



వీరహనుమంతుడిలా డ్రైవర్ తన సీట్లోకి దూకి తల వెనక్కి తిప్పి ప్రయాణీకులందర్నీ గమనించి "ఏంటయ్యా! అప్పట్నుంచి చూస్తున్నా బెల్ తెగమోగించేస్తున్నారు.... బస్సింకా బయల్దేరడానికి ఇంకో ఐదునిముషాలభైముంది. తాతగారి సొమ్మల్లే ప్రతీవాడూ మాట్లాడడమే...! ఉక్కబోసి ఛస్తుంటే యింతమంది ఎందుకు ఎక్కారట! మీ కోసం ఏర్ కండిషన్ బస్ వేయిద్దాం... ఏమయ్యా కండక్టరూ?? నీకన్నా బుద్ధుందా! సరెసరేలే నీకు నోరుంటే యింకేం!..." అంటూ బస్సు 'స్టార్ట్' చేశాడు ఓ సీతారామాస్వామి అని అనబడే డ్రైవర్...

ప్రయాణీకులెవరూ మాట్లాడలేదు... డ్రైవర్ మాటలకు మన్ను తిన్న పాములల్లే వుండిపోయారు. శివ తాండవం పేపరులో తలదాచుకున్నాడు. నా ఆశ్చర్యమల్లా ఒక్కటే ఓ.సీ.రా.స్వామి యింతసేపు ఎక్కడున్నాడని! బస్సులో వుండి ప్రయాణీకుల హావభావాల్ని గమనించాడేమోమరి!

బస్సు కదిలింది.. చల్లగాలి తగిలేసరికి ప్రాణానికి హాయిగా వుంది. ప్రయాణీకుల్లో అదోరకమైన ఉల్లాసం కనిపించింది....

శివతాండవం పేపరును మడిచాడు... వసపోసిన వాగుడు పిట్ట..

"ఏవూళ్ళో పెళ్ళి చేసుకున్నారు...!"

ప్రశ్నకు అదిరిపోయాను... నే చెప్పేలోగా "ఇంకా పెళ్ళికాలేదూ...!" అంటూ తనే మొదలెట్టాడు శివ

కాని గొంగళిలో కూచుని భోజనం చేస్తూ వెంట్రుకలు వేరుతున్నట్లుంటుంది...

"చాలా సంతోషమండీ."

మాడు పగల గొట్టాలనిపించింది... వెధవకు నాకు పెళ్ళికాకపోతే సంతోషంగా వుందట...

"ఏం! ఎందుకని!"

"నాక్కూడ పెళ్ళికాలేదు..."

ఓరి వెధవా...? వీడికి నేను తోడు దొరికినందులకు సంతోషపడుతున్నాడు... ఏభై ఏళ్ళు దాటిన వీడికి యింకా పిల్ల నెవరిస్తారు! అయినా ఎవరికోసం వ్యాపారం చేసి సంపాదించాలి... సంపాదించి ఎవడి చేతుల్లో పెట్టాలి...! పోనీ! నాలాంటి వాణ్ణి దత్తత తీసుకోకూడదూ! ఏంటో! అంతా...!

"కండక్టరుగారూ?" అంటూ శివతాండవం 'టిక్కెట్లు' చూపించాడు రావలసిన చిల్లరకు..

"మదనపల్లెకు గదా మీరు రావలసింది... అక్కడే యిస్తా... చిల్లరరాలేదు.." అంటూ కండక్టర్ కరుగ్గా జవాబిచ్చాడు...

శివతాండవం టికెట్లు జేబులో వుంచుకొన్నాడుషో నంగా....

"అన్న ప్రభుత్వం ఎలా వుందంటారూ...!"

"బాగానే వుంది...."

"బాగానే వుందా.. బాగా వుందా..."

చంపేస్తున్నాడు... ప్రాణాల్ని తోడేస్తున్నాడు... ప్రక్క సీటు ఏదైనా ఖాళీ అవుతే అక్కడకు తప్పకోవాలి...

"బాగా వుంది..."

"చాలా సంతోషమండి.... నాక్కూడా బాగానే వుంది..."

బాగానే వుందట...

"ఎవరయ్యా? నల్లచెర్వు..." కండక్టర్ గట్టిగా అరిచాడు... కూచున్న ప్రయాణీకుల్లో సగం మంది ఆ 'స్టేజ్' లో దిగేశారు... నిలబడ్డవారు అందులోనికి సర్దుకున్నారు...

మూడు సూట్‌కేసులు... ఆవకాయ జాడీ... ఫ్లాను... తాటాకు బుట్టలు రెండు ఖాకీ బట్ట సంచి.... ఫ్లెన్ ఒక ఆడ... ఒక మొగ... ఆ 'నల్ల చెర్వు'లో ఎక్కారు.... ఆమె చంకలో రెండేళ్ళకుర్రాడు...

"పాపం..."

శివతాండవాన్ని చూశాను.. జాలి పడుతున్నాడు మానవుడు..

"లెస్ లగేజ్ మోర్ కంఫర్ట్... ఒక్క 'ఫ్యామిలీ ప్లానింగ్' లోనే సాధించినట్లుంది..."

"ఊ..."

ఆడవాళ్ళ సీట్లలో మొగవాళ్ళు కూచున్నారు సాధారణంగానే... ఆమె... చంకన బిడ్డతో నిలబడివుంది... ఆమె వెనుక నిలబడివున్నాడు. అతడు... ఆమె భర్త...

"వస్తానక్కయ్యా ఆ వస్తానే..." అంటూ తమకు వీడ్కోలు యిచ్చేందుకు వచ్చిన బంధువులతో శెలవు పుచ్చుకుంటోంది... ఆవిడ...

'బస్' కదిలింది....

"ఏమయ్యా కండక్టరూ? పాపం ఆడమనిషి చంటిబిడ్డతో నిలబడివుంటే చూస్తూ కూచున్నావయ్యా?" అంటూ శివతాండవం మళ్లీ పురాణం విప్పాడు..

"నా సీటు యాయమంటారటండీ?" అంటూ కండక్టరు ఎంతో వినయంగా...

"అబ్బే? నీ కెందుకయ్యా శ్రమ... ఆడవాళ్ళ సీట్లలో కూచున్న ఆ పెద్ద మనుషుల్ని ఒక్కసారి లేపకూడదూ..."

ఆ పెద్ద మనుష్యులు గుర్రుగా చూశారు శివతాండవం వైపు...

"లేయండయ్యా సామీ? పాపం ఆడమనిషి నిలబడివుంటే వాళ్ళ సీట్లల్లో జమాయించుకు కూచున్నారు..." అంటూ కండక్టర్ గదమాయించాడు...

వాళ్ళు లేచారు... ఆవిడతో బాటు వాళ్ళాయన కూడ కూచున్నాడు నింపాదిగా... బస్సు వేగంగా ... వెళ్ళడం లేదు... నిదానంగా వెళ్తోంది... అంతకంటే ఎక్కువ స్పీడు వెళ్ళదట" ఆ బస్సు బతుకే అంతేనట.. అయినా రాతు మాత్రం శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాడు...

"ఏంటోనండీ! ఆడవాళ్ళకు ప్రభుత్వం సీట్లు ప్రత్యేకంగా కేటాయించినా, లాభం లేకపోతోంది... ఆచరించేవాళ్ళూ లేరు... అజమాయిషీ చేసే వాళ్ళూ ఎవరూలేరు..."

"అవును..."


"వేరుశెనగకు 'వేరు' బలుస్తుందే తప్ప కాయలు పట్టవండి. కాయలు పట్టినా ఒట్టి నీళ్ళు కాయలే... బరువుండవు... ఈ వర్షాలవల్ల..."

తెలియని 'సబ్జక్ట్' లేదు గురుడికి... వెధవ నస చల్లగా గాలి రావటం వల్ల కళ్ళు మూసుకుంటున్నాయి.

"ఏమండోయ్" అంటూ గట్టిగా కేకవినపడింది... ఒక్క వూపుతో బస్సాగింది...

"ఏమయ్యింది! ఏమయ్యింది!!" అంటూ 'డ్రైవర్' వెనక్కి తిరిగి చూశాడు... ప్రయాణీకుల్లో ఏంజరిగిందోననే ఆదుర్దా...

"నల్ల బ్యాగు.. తెచ్చారూ!... " అంటూ ఆవిడ తన



## మరుపు

అయోమయం, మతిమరుపు
జంట గణపతి, గజలక్ష్మి.
వాళ్ళింట్లో కరెంటు పోయింది.
గజలక్ష్మి యింట్లో దీపం వెలిగించింది.
"అబ్బ .. ఒకటే దోమలు.
వెధవది ఆ ఫానన్నా వేసి తగలడు"
అరిచాడు గణపతి.
"అసలే కరెంటు పోయింది.
ఫాన్‌వేస్తే వున్న ఈ దీపంకూడా
ఆరిపోతుంది కదండీ"
విసుక్కుంది గజలక్ష్మి.

—పి. రమేష్‌బాబు (హైదరాబాదు)

భర్త వైపు చూసింది.

అతడు తను తెచ్చిన సామాన్లు చూశాడు.. లేదన్నట్లు చెప్పాడు..

"చంపారు కదండీ ... మరిప్పుడెలా..." అంది ఎంతో గాద్గికంగా...

"ఏమయిందమ్మా..." అంటూ శివతాండవం 'ఎంక్వయిరీ' మొదలెట్టాడు...

"నల్లబ్యాగు మరిచి వచ్చామండీ అంతే!!" అన్నాడు ఆమె భర్త నింపాదిగా.

"అంతే అంటారేటండీ? అందులో... అందులో..." ఆమె చెప్ప లేకపోతోంది... ఆమె కళ్ళల్లో నీళ్ళు కదలుతున్నాయి...

"అందులో... అందులో... అంటావుగాని చెప్పవేమిటే!" ఆమె భర్త విసిగి పోతున్నాడు... ప్రయాణీకులందరూ ఆ దంపతుల వైపే చూస్తున్నారు...

అతడి చెవులో ఆమె మెల్లగా ఏదో గొణిగింది.... అతడు తెల్లబోయాడు...

"ఏంటయ్యా? యిన్ని సామాన్లతో ప్రయాణం ఎవరు చేయమన్నారయ్యా? మీ సామాన్లతోనే బస్సు నింపేశారు.. ప్రయాణం చేసేటప్పుడు ఎన్ని సామాన్లు తెస్తున్నారో లెక్క చూసుకోకూడదటయ్యా? యాధాలాపంగా బస్సు ఎక్కేయడమే?...

"ఏంటమ్మా? అతడికి తెలియకపోతే మీకన్నా తెలియదా! ఆడాళ్ళు ఎంత జాగ్రత్తగా వుండాలి ...అజాగ్రత్తవల్ల ఎంతపని జరిగిపోయిందో? చూడండి.... ఆ 'బ్యాగు'లో ఏమున్నాయో! ఏమో!!...." అంటూ శివతాండవం ఆ దంపతులకు విశదంగా బుద్ధి చెప్తున్నాడు...

ఆ దంపతులు కంగారు పడిపోతున్నారు... బస్సంతా తూర్పారపట్టారు...

"ఆ వున్నది మిమ్మల్ని వదలటానికి వచ్చిన వాళ్ళదగ్గరే

సేవ



వుంటుందండి బాబూ మీరేం కంగారు పడనవసరం లేదండీ?'' శివతాండవం వాళ్ళకు నచ్చ చెప్తున్నాడు...

''బస్సుకోసం మా వాళ్ళతోబాటు చెట్టుకింద కూచున్నామండీ. బస్సు వచ్చిన తొందర్లో ఆ చెట్టు కిందే ఆ 'బ్యాగు' మరచిపోయివుంటే...? లాభం లేదండీ.... ఇక్కడే దిగేద్దాం.... ఇంకో బస్సులో వెనక్కి వెళ్ళొచ్చు.... అంటూ ఓ నిర్ణయానికి కొచ్చేశారు ఆ దంపతులు....

''మీరో పని చెయ్యండి మహానుభావా? మీరు 'తనకల్లు' లో దిగి ఈ సామాన్లతో బాటు మదనపల్లెకు మీ ఆవిడను రానీయండి.... మీరు తిరుగు బస్సులో మదనపల్లెకు రావచ్చు....'' అంటూ మళ్ళీ శివతాండవం....

''అమ్మో! అమ్మో!! నాకు భయమండీ!.... ఈ సామాన్లతో బాటు మాఆవిడ ఒంటరిగా మదనపల్లెకు వెళ్ళలేదు.... మేము తనకల్లులో దిగేస్తాం....'' అని అన్నాడు ఆమె భర్త.

''ఏదో ఒకటి తేల్చండి.... ఇప్పటికే బస్సు ఆలస్యమయింది....'' అంటూ డ్రైవర్ బస్సు 'స్టార్ట్' చేశాడు.... బస్సు కదిలింది....

తనకల్లులో దిగండి.... అక్కణ్ణించి తిరిగి 'నల్లచెర్వు' వెళ్ళాలంటే బోలెడన్ని బస్సులు....'' అంటూ కండక్టర్ ఓ ఉచితసలహా అందచేశాడు.....

ఇంకో పది నిముషాల్లో తనకల్లు వచ్చేసింది....

''మాస్టారూ సిగరెట్ పెట్టె నిండుకుంది... తెచ్చుకుంటాను... సీటుచూస్తూ వుండండి...'' అంటూ శివతాండవం తన సీట్లోంచి లేచి బస్సు దిగాడు....

ఆ దంపతులకు తమ సామాన్లు బయట చేరవేయటానికి ఎంతో సాయంచేశాడు కండక్టర్.... ఎంతో కంగారుగా దిగిపోయారు దంపతులు.... మదనపల్లెకు తీసుకున్న ఆ టికెట్లను మాత్రం హస్తగతం చేసుకోవటంలో తన కర్తవ్య నిర్వహణను మాత్రం మరచిపోలేదు ఆ కండక్టర్‌గారు.... ఎక్కినవారితో బస్సు నిండిపోయింది.... శివతాండవం సిగరెట్ వెలిగించుకుంటూ వచ్చి తన సీట్లో కూచున్నాడు.... బస్సు బయల్దేరింది....

''చూశారా! ఆ దంపతుల కంగారూ? అంత సామానుతో ప్రయాణం చేయటం ఎందుకండీ! ఎంత తక్కువ సామాన్లతో ప్రయాణం చేస్తే అంత సుఖం కాదూ?....'' అంటూ శివతాండవం తన నోటికి పని చెప్పసాగాడు....

''అవునవును.....''

''ఏంటో! పాపం ఆ 'బ్యాగు' దొరుకుతుందో లేదో! చూశారూ? వాళ్ళు ఆ 'బ్యాగ్'లో ఏమున్నాయో మాత్రం చెప్పలేదు''

''అందులో ఏముంటే మనకెందుకు!''

''అలాకాదూ? ఏ పాతగుడ్డలో అయివుంటే వెనక్కి వెళ్ళేవారుకాదు.... అందులో విలువైన సామగ్రి వుండే తీరాలి.... మీకు తెలుసునో లేదో దొంగల దృష్టి అంతా ఏ సూటుకేసు మీదనో, బ్రీఫ్‌కేస్ మీదనో వుంటుంది కాని గుడ్డ బ్యాగుల మీదుండదు.... ఏమంటారు!....''

''కావచ్చు....''

బస్సు నడక మామూలే!.... మార్పులేదు....

ఇంకో పది నిముషాలు గడిచాయి... శివతాండవం ఏదో వాగుతూనే వున్నాడు.... అప్పుడప్పుడు ఊ కొట్టున్నాగాని అతడేం మాట్లాడుతున్నాడో నాకు ఎలాంటి ధ్యాసలేదు.... అయినా శివతాండవం నన్నువదలటం లేదు....

''నాకు మాత్రం ప్రయాణం చేస్తున్నానంటే ఏంతో జాగ్రత్తగా వుంటానండి... వారం రోజుల ప్రయాణమున్నా నా చిన్న బ్రీఫ్‌కేసులోనే సర్దేస్తాను అన్నీ.... ప్రయాణం తేలిక కూడాను....'' అంటూ శివ శివతాండవం పైన సామాన్లు వుంచే 'ర్యాక్' వైపు చూశాడు ... అంతే! శివతాండవం గట్టిగా కేకెట్టేశాడు....

''నా బ్రీఫ్‌కేసు.... నా బ్రీఫ్‌కేసు.....''

బస్సు ఆగిపోయింది.... ఓ.సీ.రా. స్వామి చికాగ్గా తిరిగి చూశాడు.

''నల్లటి బ్రీఫ్‌కేసేగా!'' ఎంతో తాపీగా కండక్టర్....

''అవును అది నాదే! ఎక్కడుంది మరి.....!''

''తనకల్లులో దిగారు చూశారూ? వాళ్ళతో బాటు మీ 'బ్రీఫ్‌కేసు' కూడ దిగిపోయింది.... హడావుడిలో మీ 'బ్రీఫ్‌కేసు' ను దింపేసినట్లుంది... నేను చూశామరి.... మీదని మాకెలా తెలుసు..... అదికూడా వాళ్ళదే అనుకున్నాం....'' అంటూ కండక్టర్ చెప్తూనే శివ తాండవాన్ని అగ్గిపెట్టె యిమ్మని అడిగాడు.....

శివతాండవం లో శివుడు తాండవం చేస్తున్నాడు.... జేబులోంచి అగ్గిపెట్టెను తీసి కండక్టర్ అందించా డు. ''మీకు బుద్ధివుందటయ్యా? 'ర్యాక్' లో వుంచిన సామాన్లన్నీ వాళ్ళు దింపేస్తూంటే చూస్తూ



## జ్వాల

''నా కవిత్వంతో ప్రపంచాన్నంతా విప్లవ జ్వాలలతో అల్లకల్లోలం చేస్తాను'' ఆవేశంగా అన్నాడు కవిశ్రీ భార్యతో.

''స్టవ్‌లో కిరసనాయిల్ అయిపోయింది. ఇదుగోండి డబ్బా. ముందాపొయ్యి వెలిగే ఏర్పాట్లేవో చెయ్యండి'' చిరాగ్గా అంది భార్య భాగ్యం.

—డి.యస్.యస్.ఎస్ మూర్తి
(విజయనగరం)

వూరుకున్నారటయ్యా.... నా బ్రీఫ్‌కేసులో.....'' అంటూ శివతాండవం చెప్పలేకపోతున్నాడు....

''ఏమున్నాయండీ?'' అంటూ అడిగాను....

''నా బొంద.... డ్రైవర్‌గారూ? యిక్కడ దిగేస్తున్నా.... 'తనకల్లు' కు వెళ్ళివాళ్ళను పట్టుకోవాలి.... ఎంత ఖర్మారాబాబు?....''

''దిగండి.... దిగండి.... ఎదురుగ్గా బస్సొస్తోంది.... ఆపుతాను'' అంటూ డ్రైవర్ మరింత తొందరపెట్టాడు శివతాండవాన్ని... శివతాండవం దిగేశాడు.... కండక్టర్ ఏదో అడగబోయాడు కాని వూర్కొండిపోయాడు. శివ తాండవం ఎదురు బస్సులో ఎక్కేశాడు.... ఆ బస్సు కదిలివెళ్ళిపోయింది వేగంగా....

పాపం శివతాండవం.... అనవసరంగా, 'బ్రీఫ్‌కేస్' పోగొట్టుకున్నాడు.... నేను చూశాను.... కండక్టర్ ఆ నల్లటి 'బ్రీఫ్‌కేస్' వాళ్ళకు అందించడం... అయినా నాకు బాగా తెలుసు..... ఆ నల్లటి 'బ్రీఫ్‌కేస్' శివతాండవంది అని తెలియకపోవటం.... ఆ నల్లచెర్వు వాళ్లదేనని అనుకోవటం కండక్టరు చేసిన పొరపాటు....

ఆ నల్లచెర్వు వాళ్ళదగ్గర టికెట్లుపుచ్చుకుని, అదే టికెట్లను యితర ప్రయాణీకులకిచ్చి డబ్బు జేబులో వేసుకోవడం; శివతాండవం కు యియవలసిన టికెట్లమీద రాసిన డబ్బు తిరిగి యియకపోవటం.... కండక్టరు చేసిన పొరపాట్లు యిక ఏమున్నాయిగనక....!

నేను వెధవను... ఇవన్నీ చూస్తూన్నానేగానీ ఏమీ చేయలేక నోరు మూసుకున్న వెధవచెత్తగాణ్ణి.... ఒక్తి చవటనుకూడాను.... నా కాళ్ళసందులో నా 'జిప్‌బ్యాగ్' మరుగున ఆ నల్లచెరువు వాళ్ళ 'నల్లబ్యాగు' నలుగుతోంది...మరి.... అందులో ఏముందో!

''ఇందులో పాత్రలు .... సన్నివేశాలు కల్పితాలు.... కథాసౌలభ్యం ఆయా వూర్లపేర్లు వాడుకోబడినవి... అంతమాత్రమే!....'' *

## తెలియదు

